నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 7
నవంబర్ 2025



## నేడు గవర్నర్ పర్యటన కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

### కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్

**కరీంనగర్, నవంబర్ 6(నినాదం):** గవర్నర్ పర్యటన కార్యక్రమం సందర్భంగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ స్వయంగా కార్యక్రమం జరిగే ప్రాంతాన్ని, భద్రతా చర్యలను పర్యవేక్షించారు. గవర్నర్ పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడిందని ఆయన పేర్కొన్నారు. గవర్నర్ కాన్వాయి సురక్షితంగా, సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపు బందోబస్తును సమర్థవంతంగా ఏర్పాటు చేశామన్నారు. యాంటీ సాబాటేజ్ తనిఖీలు, కార్యక్రమ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి యాంటీ సాబాటేజ్ చెకింగ్స్ పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. కీలక ప్రాంతాలలో శాశ్వత భద్రతా సిబ్బందిని మోహరించనున్నామని తెలిపారు. భద్రతా వలయాన్ని పర్యవేక్షించేందుకు సమన్వయం చేసేందుకు ప్రత్యేకంగా రోప్ పార్టీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమం జరిగే యూనివర్సిటీ, కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేకించి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని సీపీ తెలిపారు. భద్రత ఏర్పాట్ల పర్యవేక్షణ అనంతరం, క్షేత్ర స్థాయిలో ఉన్న పోలీసు అధికారులకు, సిబ్బందికి సీపీ తగిన సూచనలు మార్గదర్శకాలను జారీ చేశారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, విధిని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. గవర్నర్ పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు పూర్తిగా సన్నద్ధంగా ఉన్నట్లు పోలీసు కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, కమీషనరేట్ లోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐరన్ కటింగ్ యంత్రం విరిగి చేతికి తీవ్ర గాయం

### యసోద ఆస్పత్రిలో హై రిస్క్ సర్జరీ విజయవంతం

### అధునాతన వైద్య చికిత్స చేసి చేతి పునర్నిర్మాణం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్6(నినాదం)** హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్‌ని ప్లాస్టిక్, పునర్నిర్మాణ శస్త్రచికిత్స విభాగం, శస్త్రచికిత్స నైపుణ్యంతో విజయవంతం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి కేంద్రానికి చెందిన భూక్య లింగమూర్తికి సంక్లిష్టమైన డబుల్-లెవల్ పోర్ ఆర్మ్ పునర్నిర్మాణాన్ని ఆస్పత్రి వైద్యులు సక్సెస్ గా పూర్తిచేశారు. అతను పనిలో ఉన్నప్పుడు ఐరన్-కటింగ్ యంత్రం వలన ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స పొందిన తర్వాత రోగిని యశోద హాస్పిటల్స్ కు తీసుకువచ్చారు. పరీక్షలో, అతనికి లోతైన గాయాలు, చేతి కదలికలు కోల్పోవడం, గాయం చలనం లేకపోవడం వంటివి కనిపించాయి. ప్రాక్సిమల్, డిస్టల్ ముంజేయి రెండింటిలోనూ మేజర్ గాయాలు, నరాలు, నాళాలను అన్వేషించడానికి, మరమ్మత్తు చేయడానికి వెంటనే శస్త్రచికిత్స చేయాలనే నిర్ణయం తీసుకున్నారు. డాక్టర్ పి. ప్రకాష్, కన్సల్టెంట్ ప్లాస్టిక్, పునర్నిర్మాణ శస్త్రచికిత్స, నేతృత్వంలో జరిగిన ఈ ప్రక్రియలో అదునాతన పునర్నిర్మాణ పద్ధతులను ఉపయోగించి క్లిష్టమైన నిర్మాణాల మైక్రోసర్జికల్ ఆపరేషన్ చేశారు. ఈ శస్త్రచికిత్సను దాదాపు 7 గంటల పాటు శ్రమించి విజయవంతంగా పూర్తి చేశారు. ఎంతో క్లిష్టమైన కేసును సకాలంలో హాస్పటల్‌కి రావడం మూలంగా విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేసి రోగిని తిరిగి యథాస్థితికి తీసుకురావడం జరిగిందని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ప్లాస్టిక్ రీకన్స్ట్రక్టివ్ సర్జన్ డాక్టర్ పి. ప్రకాష్ అన్నారు. శస్త్రచికిత్స తర్వాత, పేషెంట్ మంచి మెరుగుదల కనిపించిందని, సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యాడని తెలిపారు. అతనికి ఫిజియోథెరపీ మరియు క్రమం తప్పకుండా ఫాలో-అప్ చేయడాన్ని సూచించారు. సంక్లిష్టమైన గాయం మరియు అవయన గాయాలతో బాధపడుతున్న పేషెంట్లకు ప్రపంచ స్థాయి సంరక్షణను అందిస్తూ, అదునాతన పునర్నిర్మాణ మరియు మైక్రోసర్జికల్ విదానాలలో యశోద హాస్పిటల్స్ ముందంజలో ఉందన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

### నాలుగు రోజులు గా తరగతులు నష్ట పోతున్న విద్యార్థులు.

### ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలి: యుఎస్ఎఫ్ఐ.



**కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (నినాదం)** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శిలు చంద్రకాంత్,బ్యాగరి వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు పదివేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు ప్రభుత్వము చెల్లించకపోవడంతో కళాశాలలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ కళాశాల యాజమాన్యం బందుకు నిర్వహిస్తున్నారు. దీనివల్ల విద్యార్థులు చదువుకోవడానికి ఆటంకం ఏర్పడింది. గత ఐదు రోజులుగా కళాశాలలు తెరవకపోవడంతో విద్యార్థులు మానసిక ఆవేదనకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యాసంస్థల యజమాన్యాలతో చర్చలు జరిపి విద్యార్థుల చదువులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఏర్పడిన అనేక సమస్యల పరిష్కారానికి సమీక్షలు నిర్వహించే రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థుల చదువుపై సమీక్షలు జరపకపోవడం వలనే సమస్య తీవ్రతరమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఫీజు రియంబర్స్మెంట్ నిధులను సుమారు పదివేల కోట్లు విడుదల చేయకుండా కాలయాపన చేయడం సరికాదు. స్కాలర్షిప్లపై ఆధారపడినా వారు ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు, వారికి రావాల్సిన స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ రాకపోవడం వల్ల ఉన్నత చదువుకు వెళ్లకుండా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పై చదువులకు వెళ్లాల్సిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాల యాజమాన్యం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నాలుగు సంవత్సరాల ఫీజు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని చెప్తున్నారు. ఫీజులు కట్టలేక పై చదువులు చదవలేక విద్యార్థుల జీవితాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. తక్షణం పెండింగ్ ఫీజులపై నిర్ణయం తీసుకొని తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రహదారేనా..!

## రోడ్డుకు ఇరువైపుల కమ్మేసిన పిచ్చి మొక్కలు

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు స్థానికులు...

### అధికారులు ఉన్నట్టా? లేనట్టా..?

### అయోమయంలో ప్రజలు



దమ్మపేట, నవంబర్ 5(నినాదం): కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన రహదారులు ప్రజల ప్రాణాలకే ముప్పు తెచ్చే విధంగా తయారైయ్యాయి. అధికారుల నిర్లక్ష్యం పర్యవేక్షణ లోపంతో మండల వ్యాప్తంగా ఉన్న రోడ్లు ప్రమాదాలకు నిలయంగా మారాయి. వివరాలోకెళ్తే మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ రోడ్డు నుండి సాయన్నరావు పాలెం ముష్టిబండ నుండి మండల కేంద్రానికి వేళ్లేందుకు ప్రజల సౌకర్యార్థం కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వెచ్చించి కొన్నేళ్ళ క్రితం బీటీ రోడ్ నిర్మించారు. అయితే అధికారుల పర్యవేక్షణ లోపంతో రహదారికి ఇరువైపులా ఎపుగా మొలిచిన పిచ్చి మొక్కలు రోడ్డుపైకి రావడం తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. షాట్ కట్ రూట్ కావడం స్థానిక ప్రజలు, పనులకు వెళ్లే వారు, ఇతర అవసరాల నిమ్మిత్తం ఈ మార్గంలో ప్రయాణం చేస్తుంటారు. అత్యవసర సమయంలో ఎదుటి వాహనాన్ని దాటి వెళ్లాలంటే సాధ్యం కానీ పరిస్థితి. ముఖ్యంగా మూలమాలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాల జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా రోడ్డుపై భారీ గోతులు దర్శనమిస్తున్నాయి. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు గుంపుగా ఉండటంతో వాహనాలు కానీ, పశువులు కానీ వచ్చేది కనపడటం లేదని అలాంటి సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళలో అటుగా వెళ్లాలంటే ఎక్కడ ప్రమాదం జరుగుతుందో అని భయందోళనకు గురవుతున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు నిద్రవస్తలో ఉన్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు అసలు మండలంలో అధికారులు ఉన్నారా...? లేరా.. అంటు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఏదైనా ప్రమాదం జరగకముందే రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## అందె రోడ్ల సమస్యలను పరిష్కారం చేస్తాం

సిద్దిపేట(దుబ్బాక) నినాదం:మిరుదొడ్డి మండల అందే గ్రామానికి చెందిన జేఏసీ నాయకులు వివిధ పార్టీలకు చెందిన అఖిలపక్షం నాయకులు కలిసి మారుమూల ప్రాంతం అయిన అందే గ్రామానికి రోడ్లు వేయాలని ఇటీవల పలు శాఖల అధికారులను కలిసి వినతి పత్రం అందజేయాగ రోడ్లు భవనాల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్ రోడ్ల పరిశీలనకై విచ్చేసి, సిద్దిపేట నుండి దౌల్తాబాద్ ఎక్స్ రోడ్ నుండి అందె గ్రామం వరకుగ్రామస్తులు తో కలసి నడుచుకుంటూ, గుంతలమయమైన రోడ్డును పరిశీలించారు,ఈ రోడ్ల దుస్తిని చూసి త్వరలోనే పరిష్కారం చేస్తాం అని హామీ ఇచ్చారు. జేఏసీ నాయకులు మారుమూల ప్రాంతం గ్రామమైన అందే గ్రామానికి గత ఇరువై సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వేసిన రోడ్లు తప్ప, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రోడ్లు వేయకపోవడం, పాత రోడ్లన్నీ పూర్తి గుంతల మయం అవ్వడంతో, గ్రామం నుండి ప్రతిరోజు సిద్దిపేట జిల్లా కేంద్రానికి ఉన్నత చదువుల కోసం కళాశాలకు వెళుతుంటే, సరైన సమయానికి బస్సులు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, గ్రామంలోని గర్భిణులు బాలింతలు వృద్ధులు హాస్పిటల్ లోకి వెళ్దామంటే, అంబులెన్సు రోడ్డు బాగాలేక రాకపోవడంతో, వైద్యానికి నోచుకోలేకపోతున్నారని, గ్రామంలో రైతులు పండించిన ఆకుకూరలు కూరగాయలు, అత్యధికంగా పండించినప్పటికీ రోడ్డు రవాణా వ్యవస్థ సరిగ్గా లేనందువల్ల పండించిన కూరగాయలు, సరైన సమయానికి మార్కెట్‌కు తరలించకపోవడం వల్ల, నష్టపోతున్నామని, గ్రామస్తుల సమస్యలను పరిష్కరించి వెంటనే రోడ్డు వేయాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో, జేఏసీ కన్వీనర్ వారాల రాజు కుమార్, బుంగరి సత్తయ్య,చుక్క శంకర్,అందె ప్రవీణ్,కడారి యాదగిరి, పర్వరాములు, పోచయ్య, సంతోష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐ ద్వారా ఎకరాకు 12 క్వింటాళ్ళ పత్తి కొనుగోలు చేయాలి

### పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో.కన్వీనర్ చెల్పూరి రాము డిమాండ్



**జమ్మికుంట నవంబర్ 6 (నినాదం):** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన పత్తి పంట ను సీసీఐ ద్వారా ఎకరాకు 12 క్వింటాళ్ళ పత్తి ని కొనుగోలు చేయాలని పత్తి రైతు సంఘం రాష్ట్ర కో కన్వీనర్ రాము డిమాండ్ చేశారు. గురువారం జమ్మికుంటలో తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో.కన్వీనర్ రాము మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విధించిన నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం రైతుల నుండి కేవలం 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామనడం రైతులను మోసం చేయడమేనని ప్రభుత్వమే నిర్ణయించిన నిబంధనలను ప్రభుత్వమే నీరు గార్చుతూ కార్పొరేట్ వ్యాపారులకు లాభాలు చేకూర్చేందుకు కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. కష్టించి పనిచేసిన రైతుల కడుపు కొడుతున్నారని ఈ నిర్ణయం సరైంది కాదని దీనివల్ల రైతులు తమ పంటను అమ్ముకునే పరిస్థితి లేదని ఇదే అదునుగా దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతుల కడుపు కొట్టే ప్రమాదం ఉందని ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని ఎకరాకు 12 క్వింటాల పత్తిని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

వాతావరణం అనుకూలించక సీసీఐకి రైతులు తీసుకొస్తున్న పత్తిలో అధిక తేమ శాతం పేరుతో తక్కువ ధరను రైతుకు చెల్లించి రైతుల కడుపు కొడుతున్నారని ప్రభుత్వం స్పందించి తేమశాతం నిబంధనలను ఎత్తివేయాలని కొరారు.

రైతులకు ఇబ్బందికరంగా మారిన కంపాస్ కిసాన్ యాప్ వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మరియు సీసీఐ వారు పునః పరిశీలించి పాత పద్ధతి ద్వారానే రైతులకు అనుకూలమైన నిర్ణయాన్ని తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పత్తి రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

## దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షిస్తాం





### అక్రమ సంబంధం.. ఆస్తి తగాదాలే అత్యాయత్నానికి కారణం

### ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

### ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

**కల్వకుర్తి, నవంబర్ 6 (నినాదం):** కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని సంజాపూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం గుర్రం జంగయ్య కుటుంబ పై దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షిస్తామని నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. గురువారం ఎస్పీ సంజాపూర్ లోని హత్యయత్నం సంఘటన స్థలాన్ని, క్షతగ్రాతుల వ్యవసాయ పొలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గుర్రం జంగయ్య కుటుంబా సభ్యులపై మరణయుధాలతో దాడులు చేసి తీవ్రంగా గాయపరిచిన 6 గురు నిందితులలో 5 గురిని పట్టుకున్నామని, ఒకరి కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. హత్యయత్నం చేసిన వీరిపై కఠిన చర్యలు తీసుకొని తగిన శిక్ష పడేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. ఈదాడుల్లో చెర్కూర్ గ్రామానికి చెందిన ఇద్దరు, వెల్దండ మండలానికి చెందిన 4 గురు దాడికి పాల్పడారని వెల్లడించారు. దాడిలో గాయపడిన ముగ్గురిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. అక్రమ సంబంధం, ఆస్తి తగాదాల్లో వచ్చిన విభేదాలే ఘటనకు కారణమని తెలిపారు. క్షతగాత్రుడు పరమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఎస్పీ వెంట డిఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి



వికారాబాద్, నవంబర్ 6(నినాదం): జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం చిట్టిగిద్ద గ్రామానికి చెందిన దప్పు ఆనందం అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన గురువారం వెలుగు చూసింది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన దప్పు ఆనందం కేశవపల్లితాండ సమీపంలో చెట్ల పొదల్లో బైక్ ప్రక్కన అనుమానస్పద స్థితిలో మృతి చెందిన దృశ్యాన్ని గమనించిన తాండా వాసులు విషయాన్ని పోలీసులకు తెలిపారు. ఈ నేపథ్యంలో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితులను పరిశీలించారు. బైక్ నెంబర్ ఆధారంగా ఆనందం చిరునామా తెలుసుకుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## లెక్చరర్ల పంచాయతీ విద్యార్థుల పాలిట శాపం







### సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం..

### విద్యార్థులను వేధిస్తున్న మహిళల లెక్చరర్ పై చర్యలు తీసుకోవాలి..

### పోలీస్ స్టేషన్‌కు చేరిన పంచాయతీ...

### సీఐ హామీతో సద్దుమణిగిన వివాదం

**జమ్మికుంట, నవంబర్ 6 (నినాదం):** జమ్మికుంట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గత పది రోజుల నుంచి ఒక మహిళ లెక్చరర్ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమెకు వ్యతిరేకంగా గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులను పెడుతున్న ఇబ్బందులను ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకు వెళ్లడానికి ఏబీవీపీ టిఆర్ఎస్వి తో పాటు సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం కళాశాలకు వెళ్లగా అక్కడ ప్రిన్సిపల్ అందుబాటులో లేకపోవడంతో ఇంచార్జి ప్రిన్సిపల్ తో మాట్లాడారు. ఈ విషయంపై సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ల మధ్య విభేదాలు ఏర్పడి ఆ విభేదాలు కాస్త విద్యార్థులపై చూపించడం చాలా ఆశ్చర్యానికి గురిచేస్తుంది ఎంపీసీ లెక్చరైన కవిత విద్యార్థుల పట్ల దురుసుగా వ్యవహరిస్తూ విద్యార్థులపై నానా రకాల మాటలతో ఇబ్బందులు పెడుతుందని ఆరోపించారు. విద్యార్థులు తమ వార్షిక పరీక్ష ఫీజు డేట్ వచ్చినప్పటికీ విద్యార్థులు ఫీజు చెల్లిస్తామని వెళ్తే నేను ఫీజు తీసుకోను, మీరు ఎవరికి చెప్తారో చెప్పండి నేను మీ అంతు చూస్తా అని విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతుందని అన్నారు. ఒక పక్క ప్రభుత్వ పాఠశాలలో గాని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గాని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల సంఖ్యలను పెంచడానికి ప్రభుత్వం చూస్తూ ఉంటే మరో వైపు కొంతమంది లెక్చరర్లు వారి వారి మధ్య ఉన్న విభేదాలతో అవి పిల్లల మీద తీస్తున్నారు అని తెలిపారు. ఈ విషయంపై నేరుగా గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లి ప్రశ్నించగా ప్రశ్నించిన మాపైన కొంతమంది రాజకీయ నాయకుల పేర్లు చెప్పుతూ ఫోన్లో ఫోటోలు వీడియోలు తీస్తూ నోటికి ఇష్టం వచ్చినట్టుగా ఆ లెక్చరర్ ప్రవర్తించడం విస్మయానికి గురి చేసిందని సాయిరాం తెలిపారు. ఈ విషయంపై న్యూస్ కవరేజ్ కి వచ్చిన మీడియా సోదరుల పైన కూడా ఇష్టం వచ్చినట్లు ఆ లెక్చరర్ ప్రవర్తించడం మీడియాను అవమానించినట్లే అని విద్యార్థి సంఘ నాయకులు పేర్కొన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడితే ఆ మేడంకు ఇప్పటికి చాలా సార్లు చెప్పినప్పటికీ ఆమెలో మార్పు రాలేదని తెలియజేశారు. ఈ విషయంపై ఎవరికి చెప్పాలో తెలియక జమ్మికుంట పోలీస్ స్టేషన్ కి విద్యార్థులతో కలిసి సిఐ కి తెలియజేయడంతో సానుకూలంగా స్పందించిన పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ నేను లెక్చరర్ తో మాట్లాడి మీ సమస్యను పరిష్కరిస్తానని ఎలాంటి ఆందోళనలు చేయాల్సిన అవసరం లేదని చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని విద్యార్థులకు నచ్చజెప్పి కళాశాలకు పంపించారు. ఈ విషయంపై వెంటనే కలెక్టర్ స్పందించి ఈ విధంగా వ్యవహరించిన కవిత టీచర్ ను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్ ఏబీవీపీ పట్టణ అధ్యక్షుడు పలిక నిరూప్ ,ఆరిఫ్, శేషాంక్,అఫ్రిది , శివ, కళాశాల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## మధిర నుండి పంచారామాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు

**మధిర, నవంబర్ 6 (నినాదం):** కార్తీక మాసం పురస్కరించుకొని మధిర మరియు పరిసర ప్రాంత భక్తులకు ఆర్టీసీ శుభవార్త. కార్తీక మాసం సందర్భంగా ది 09-11-2025 న రాత్రి 9-00 గంటలకు ఆదివారంమధిర ఆర్టీసీ బస్టాండ్ నుంచి పంచారామాలకు (అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట) ఈ ఐదు పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక డీలక్స్ బస్సు సర్వీసు నడుపుతున్నట్లు మధిర డిపో మేనేజర్ శంకర్రావు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సర్వీస్ 10-11-2025 న కార్తీక సోమవారం రోజున శైవ క్షేత్రాలైన పంచారామాలను దర్శనం చేసుకుని అనంతరం బయలుదేరి మధిరకు చేరుకుంటుంది ముందస్తు ఆన్లైన్ రిజర్వేషన్ కొరకు www.tgsrtcbus.in website ను సంప్రదించాలని వారు కోరారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్. 9491357479 9908166892.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 7 నవంబర్ 2025




## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

**ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రణవ్**

**జమ్మికుంట, నవంబర్ 6 (నినాదం):** జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని సోమాజిగూడ 288 బూత్ పరిధిలో గల శ్రీనగర్ కాలనీలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..జూబ్లిహిల్స్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండా అని,రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,జూబ్లిహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో చేస్తున్న ఎన్నికల ప్రచారంలో ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని యువ నేత అనిల్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించడానికి స్థానిక ఓటర్లు సిద్ధంగా ఉన్నారని ప్రణవ్ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఆరు గ్యారెంటీలతో పాటు సంక్షేమ పథకాలను అందిస్తున్నది ప్రభుత్వాన్ని ప్రజలు విశ్వసిస్తున్నారని ప్రణవ్ పేర్కొన్నారు. ఇచ్చిన మాటను తప్పకుండా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషికి నిరుద్యోగ యువత నుండి విశేష స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజు ఠాకూర్ తో ప్రచారం నిర్వహించడం ద్వారా ప్రజల్లో నూతన ఉత్సాహం వస్తుందని ఆయన తెలిపారు.



## ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ బిల్లులు చెల్లించాలి

**టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి**



**కరీంనగర్, నవంబర్ 6(నినాదం):** టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల ఆవేదన, పెన్షన్ సమస్య, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆలస్యం, ఉద్యోగులపై జరుగుతున్న దాడులు, 317 జీవో ప్రభావం వంటి అనేక కీలక అంశాలపై విశదంగా చర్చించబడింది. ఇట్టి సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,2004 తర్వాత నియమితులైన ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటికీ పెన్షన్ అందక పోవడం తీవ్రమైన అన్యాయమని అదే సమయంలో 2004 తర్వాత ఎన్నికైన ప్రజాప్రతినిధులు మాత్రం పెన్షన్ పొందుతున్నారంటే ఇది ప్రభుత్వ వ్యవస్థలో ఇద్దరి మధ్య తారతమ్యాలు సూచిస్తుందని ఉద్యోగుల్లో అసహనాన్ని కూడా పెంచుతుందని అభిప్రాయపడ్డారు . పెన్షన్ అనేది బిక్ష కాదు అని అది ప్రభుత్వానికి ప్రజలకు 30,35 సంవత్సరాల పాటు సేవ చేసిన ఉద్యోగికి ఇవ్వాల్సిన సాంఘిక భద్రతా హక్కు అని ఆయన పేర్కొన్నారు. భారత సుప్రీం కోర్టు కూడా ఈ అంశంపై స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం దానిని అమలు చేయకపోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్, జీపీఎఫ్, ఇన్సూరెన్స్, లీవ్ సాలరీ, మెడికల్ బిల్లులు వంటి చెల్లింపులు నెలల తరబడి వాయిదా పడుతున్న పరిస్థితిని ప్రస్తావిస్తూ 30 నుండి 35 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవ చేసిన ఉద్యోగులు ఈరోజు తమ కుమార్తెల పెళ్లిళ్లు చేయలేక, అప్పులు తీర్చలేక తీవ్ర మనోవేదనలో ఉన్నారని అన్నారు.ఇది కేవలం ఉద్యోగుల బాధ మాత్రమే కాకుండా ప్రభుత్వ సేవలోకి రావాలనుకునే ప్రతి నిరుద్యోగి కుటుంబ ఆందోళన కూడా అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులపై జరుగుతున్న దాడులు, అవమానకర వ్యాఖ్యల పట్ల తీవ్రంగా స్పందిస్తూ దారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులపై దాడి అంటే ప్రభుత్వ వ్యవస్థపైనే దాడి చేసినట్టేనని వ్యాఖ్యానించారు. అలాంటి చర్యలకు పాల్పడేవారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఏసీబీ అధికారులు చిరు ఉద్యోగుల పై దాడులు చేసే ముందు, వీరిపై జిల్లా అధికారుల ఒత్తిడి ఉందా, నిర్ణయాధికార పరిమితులు ఏమైనా అతిక్రమించబడుతున్నాయా అన్న విషయాలను సవివరంగా పరిశీలించే విధంగా చూడాలని కోరారు అదేవిధంగా 317 జీవో, జోన్ల విభజన, జిల్లాల పునర్విభజన వలన ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ క్యాడర్ స్ట్రెంత్ పెంచకుండానే జిల్లాల విభజన జరపడం వల్ల పదోన్నతులు నిలిచిపోయాయని, హెచ్‌ఆర్‌ఏ తగ్గిందని, కుటుంబాలు విడిపోయాయని పేర్కొన్నారు. ఈ అయోమయ పరిస్థితి తొలగించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.సమావేశంలో నేతలు ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని ఎన్నికల మేనిఫెస్టో అంశంగా కాకుండా రాజ్యాంగబద్ధమైన బాధ్యతగా తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగం లక్ష్మణరావు జిల్లా కార్యవర్గ సమావేశ తీర్మాన ప్రతులను చదివి వినిపించారు. ఈ సమావేశానికి సంఘ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి జిల్లా ట్రెజరర్ ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి రాగి శ్రీనివాస్ గూడ ప్రభాకర్ రెడ్డి సందీప్ రావు సర్దార్ హర్మేందర్ సింగ్ హరికృష్ణకరీంనగర్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంత్రావు తిమ్మాపూర్ యూనిట్ అధ్యక్షులు పోలు కిషన్ కార్యదర్శి నాగరాజు రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్ కార్యదర్శి కొమ్మెర శ్రీనివాసరెడ్డి చొప్పదండి అధ్యక్షులు కామ సతీష్ కార్యదర్శి గిరిధర్ రావు హుజురాబాద్ అధ్యక్షులు చింతల సందీప్, జిల్లా నాయకులు ఇరుమల్ల శారద రమేష్ గౌడ్ సునీత శంకర్ యాదవ్ ప్రసాద్ రెడ్డి అనిల్ కుమార్ మమ్మీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేసిన మిత్ర ఫౌండేషన్

**కల్వకుర్తి, నవంబర్ 06 (నినాదం):** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని బలరాం నగర్ కాలనీకు చెందిన గోరటి రాధిక అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు గురువారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మిత్ర ఫౌండేషన్ తరుపున అధ్యక్షుడు శ్రీకాంత్ నేత మృతురాలి కుటుంబసభ్యులకు 5000/- వేల రూపాయల నగదును అర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు మిత్ర ఫౌండేషన్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. మిత్ర విద్యా భరోసా ద్వారా మృతురాలు గోరటి రాధిక పిల్లల విద్యా భవిష్యత్తుకు చేయూత అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు రవూఫ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవర్ల మహేష్,సభ్యులు అంజి, జిలాని,నరేష్,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సత్య సాయి బాబా శోభాయాత్రను విజయవంతం చేయండి

**సేవాసమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్**

**జమ్మికుంట, నవంబర్ 6 (నినాదం):** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని స్థానిక సత్యసాయి మందిరంలో ఈనెల 8 వ తేదీ న సాయంత్రం ఊరేగింపు (శోభాయాత్ర) తేదీ 9వ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు హోమాలు తేదీ 10 కార్తీక సోమవారం రోజున ఉదయం 9 గంటల 22 నిమిషములకు స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.అదేవిధంగా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటుగా సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. 8వతేదీ శనివారం రోజున జరిగే శోభాయాత్ర కార్యక్రమం గ్రెన్ మార్కెట్ రోడ్ లో గల గన్ను ఉపేందర్ గృహం నుండి సాయంత్రం 4:30 గంటలకి బయలుదేరి జమ్మికుంట పురవీధుల నుండి మెయిన్ రోడ్ బస్టాండ్ గాంధీచౌక్ కాలేజ్ రోడ్డు నుండి శోభాయాత్ర కొనసాగించుకుంటూ సత్య సాయి మందిరం వద్దకు చేరుకుంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అందరూ భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా స్థానిక సమితి కన్వీనర్ గన్ను సతీష్ తెలియజేశారు.

## స్నాతకోత్సవానికి ముస్తాబైన శాతవాహన విశ్వవిద్యాలయం




**నేడు 2వ స్నాతకోత్సవానికి హాజరుకానున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సులర్ జెబిఎన్ రావు**

**అచర్య యు.ఉమేష్ కుమార్ ఉపకులపతి శాతవాహన యూనివర్సిటీ**

**కరీంనగర్, నవంబర్ 6 (నినాదం):** శాతవాహన యూనివర్సిటీలో ఈ నెల 7న శుక్రవారం 2వ స్నాతకోత్సవం కన్వీకేషన్ నిర్వహించను న్నారు. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శాతవాహన విశ్వవిద్యాలయం లో 7 వ తేదీన జరిగే 2వ స్నాతకోత్సవం నీ వివరిస్తూ, ఆచార్య యు . ఉమేష్ కుమార్ ఉపకులపతి మంగళవారం యూనివర్సిటీలో సెనెట్ హాల్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లా డుతూ, కార్యక్రమం యొక్క వివ రాలు వెల్లడించడం జరిగింది. ఈ నెల 7న ఉదయం 9.30 లోపు ఎవరికీ కేటాయించిన స్థానాల్లో వారు కూర్చోవలసిందిగా కోరారు. గవర్నర్ పర్యటన ఉదయం 10 గం ల కి కార్యనిర్వాహక మండలి సభ్యులు అధ్యాపక డిన్స్ రాక ఉం టుంది. కార్యనిర్వాహక మండలి సమావేశం జరుగుతుంది. ముఖ్య అతిథి వక్త రాక . తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్, గౌరవాధ్యక్షుడు రాక ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్తో గ్రూప్ ఫోటో.. స్నాత కోత్సవ ఊరేగింపు ఉంటుం ఉంటుం ది. ఊరేగింపు వేదికను చేరుకుంటుంది. 11.25 కి జాతీయ గీతం ఆలాపన అనంతరం స్నాతకోత్స వం ప్రారంభం పీహెచ్ డిగ్రీలు, బంగారు పతకాల ప్రదానం. చేసిన అనంతరం ముఖ్య అతిథి ప్రసంగం ఉంటుంది. ఛాన్సలర్ సందే శంతో స్నాతకోత్సవం ముగింపు తర్వాత జాతీయ గీతం ఆలాపనతో కార్యక్రమం ముగింపు ఉంటుంది అని తెలిపారు. అతిథులు ఈ కార్డు ను ప్రవేశ ద్వారం వద్ద చూపించి ఉదయం 10. గంటలలోపు తమ సీట్లలో కూర్చోవాలని అభ్యర్థిం చారు. పిల్లలు, " మొబైల్ ఫోన్లు, కెమెరాలు, బ్యాగులు మొదలైనవి అనుమతించబడవు. దయచేసి భద్రతా సిబ్బంది ఇతర పర్యవేక్షకు లతో సహకరించండి. అన్నారు. స్నాతకోత్సవ ఊరేగింపు హాలులోకి ప్రవేశించే సమయంలో, జాతీయ గీతం వినిపించే సమయంలో ఊరే గింపు హాలు నుండి బయలుదేరే సమయంలో అతిథులు లేచి నిలబడాలని అభ్యర్థించారు. ఈ విలేకర్లు సమావేశంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఎగ్జామినేషన్ కంట్రోలర్, మేడం, పిఆర్ఓ విజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**కలెక్టర్ ప్రమేలా సత్పతికి వినతి పత్రం అందజేసిన మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్**



**కరీంనగర్, నవంబర్ 6(నినాదం):** మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్, నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులతో కలసి గురువారం కరీంనగర్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,గత వారం రోజుల క్రితం కురిసిన వర్షం కారణంగా చొప్పదండి నియోజకవర్గంలో వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదన్నారు.రైతులు ఇంత అరిగోస పడుతున్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్వయంగా ఆయనే సివిల్ సప్లై మంత్రిగా ఉండి కూడా, కనీసం ఒక్క రివ్యూ కూడా పెట్టిన దాఖలు లేవు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు ప్రజలతో రైతులతో మమేకమై స్థానిక సమస్యల పట్ల పూర్తిగా అవగాహనతో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేవారన్నారు.ఇప్పుడు ఎన్నికైన చొప్పదండి శాసనస భ్యుడు ఎక్కడుంటాడో ఎవరికి తెలియదు అన్నారు.ప్రజలు మిమ్మల్ని గెలిపించింది, ఇందుకేనా అని ప్రశ్నించారు.గత రెండు సంవత్సరాల నుండి రైతుల పట్ల ఇదే తంతు కొనసాగడం బాధాకరమని అన్నారు.చొప్పదండి నియోజకవర్గంలో 300 పైచిలుకు కొనుగోలు సెంటర్లు ఉంటే, ఇప్పటివరకు పది నుండి పదిహేను శాతం వరకే సెంటర్లు ప్రారంభోత్సవం జరిగినాయి అని, అన్నారు.దయచేసి ఇప్పటికైనా,జిల్లా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేసి, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలన్నారు. తడిసిన వరి ధాన్యాన్ని కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.వడ్లకు నల్లగింజ, తేమ ఉన్నా, రైస్ మిల్లర్లు వెనక్కి పంపకుండా కొనుగోలు చేయాలని, పత్తి రంగు మారినా, మ్యాచర్ తో సంబంధం లేకుండా సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలని ఆయన పేర్కొన్నారు.



## రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు

**అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత**

**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 6 నినాదం:** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో హేమ యంత్రాలు బ్రాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచి రైతులకు ఇబ్బంది కలగకుండా దాన్యం కొనుగోలు చేయాలని జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత అన్నారు. గురువారం మెట్పల్లి మండలం చెవుల మద్ది మరియు రామారావు పల్లి గ్రామాల్లో ప్యాడి సెంటర్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ బి.ఎస్ లత పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో తూకపు యంత్రాలు తేమయంత్రాలు ప్యాడి క్లీనర్స్ టార్ఫలెన్లు సరిపోయినన్ని అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని సూచించారు కేంద్రంలో నిర్వాహకులు వివరాలు మద్దతు ధర టోల్ ఫ్రీ నెంబర్ వివరాలు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.రైతులు తమ ధాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగానే రసీదులు జారీ చేయడంతో పాటు వారి బ్యాంకు వివరాలను సక్రమంగా నమోదు చేసి పంట రుసుము సకాలంలో రైతులు ఖాతాలో జమ అయ్యేలా చూడాలని సూచించారు అన్ని రకాల రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు.మెట్పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో నిజాం రైస్ ఇండస్ట్రీ రైస్ మిల్లును పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే వరి ధాన్యమును వెంటనే అన్లోడ్ చేయించాలని లారీలను పెండింగ్ ఉంచకుండా అమాలీలను వర్కలను ఎక్కువ పెట్టాలన్నారు రైతులతో కలెక్టర్ మాట్లాడుతూప్రభుత్వం పంటకు మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి 2389 బి గ్రేడ్ రకానికి 2369 కల్పిస్తుందని రైతులు వరి ధాన్యము ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఇవ్వాలని తెలిపారు. ధాన్యాన్ని శుభ్రపరిచి తగిన తేమ శాతం కలిగిన తర్వాత మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు.వరి కొనుగోలు ప్రక్రియలు రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా టోల్ ఫ్రీ నంబర్ 18004258187 ను సంప్రదించాలని తెలిపారు.ఈ పరిశీలనలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, ఎమ్మార్వో మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## యస్.జి.యఫ్. రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

**కరీంనగర్, నవంబర్ 6(నినాదం):** 69 వ, యస్.జి.యఫ్. రాష్ట్ర స్తాయి, హ్యాండ్ బాల్ చాంఫియన్ షిప్ పోటీలకు పారమిత విద్యార్థిస్థానక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థి సి. హెచ్ భువన రెడ్డి యస్.జి.యఫ్. రాష్ట్ర స్తాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు, పాఠశాల ప్రధానోపాద్యాయుడు గోపిక్రిష్ణ తెలిపారు.ఇటీవల సిరిసిల్ల జిల్లా కొత్తపేట గ్రామంలో జరిగిన సిరిసిల్ల జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నాలుగు జిల్లాల 69వ యస్. జి.యఫ్. అండర్ 17 బాల బాలికల హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి విద్యార్థి సి. హెచ్ భువన రెడ్డి అత్యంత ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనది.రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య వారి ఆద్వర్యంలో గవర్నమెంట్ ఉన్నత పాఠశాల, కొస్గి గ్రామం, మహబూబ్ నగర్ జిల్లాలో నవంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న 69వ యస్. జి. యఫ్. బాల బాలికల రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొననున్నది.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థిని పారమిత విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వియుయం.ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాద్యాయుడు గోపిక్రిష్ణ, సమన్వయకర్త రబీంద్ర పాత్రో, వ్యాయామ ఉపాద్యాయులు రాజు, అమరేందర్‌లు అభినందించారు.

## తహసిల్దార్ వెంకట్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

**పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు....**

**ప్రజల అభిమానాన్ని చూరగొన్న అధికారి వెంకట్ రెడ్డి..**

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి**




**జమ్మికుంట, నవంబర్ 6 (నినాదం):** జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మార్వో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వెంకట్ రెడ్డి ని కలిసి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ, జమ్మికుంటకు ఇటీవల బదిలీపై వచ్చిన తహసిల్దార్ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ రైతుల పట్ల ప్రజా సమస్యల పట్ల నిజాయితీతో కూడిన సేవలను అందించడం అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతికి తావు లేకుండా ఇలాంటి అధికారులు పనిచేయడం గర్వంగా ఉందని తహసిల్దార్ వెంకటరెడ్డి తన సేవలను ఇలాగే కొనసాగిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పాతకాల అనిల్ సలీం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం

**జమ్మికుంట, నవంబర్ 6 (నినాదం):** హుజురాబాద్ మండలం లోని చిన్నపాపయ్యపల్లి గ్రామంలో ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రామంలో ఉన్న ట్రాక్టర్లతో ర్యాలీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయంలో ట్రాక్టర్ల అద్భుత మైన ప్రాముఖ్యతను గుర్తించేందుకు, ట్రాక్టర్ యజమానుల అంకితభావాన్ని గౌరవించేందుకు ప్రతి సంవత్సరం నవంబర్ 6న "ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం"ను జరుపుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో ఒక కొత్త సంచలనానికి దారి తీసే అవకాశం కలిగించే రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గీసిడి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు పల్లెబోయిన లక్ష్మయ్య, కోశాధికారి నరేడ్ల మధుసూదన్ రెడ్డి, రమణారెడ్డి, సభ్యులు కిషన్ రెడ్డి, అనుమండ్ల వెంకట్ రెడ్డి, పల్లెబోయిన దేవరాజ్, తనుగుల ప్రవీణ్, రాజు, తిరుపతి రెడ్డి ప్రవీణ్ రెడ్డి కొమురయ్య రవీందర్ కుమారస్వామి కిషన్, రొంటల ప్రభాకర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం, తెలంగాణ
07 నవంబర్ 2025


## ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ



**కీసర, నవంబర్ 06, (నినాదం) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామంలో శ్రీ సీతారామలక్ష్మణ సమేత ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో 18వ వార్షికోత్సవ మహోత్సవము సందర్భంగా గండి అంజయ్య గౌడ్, పరకాల పెంటయ్య గౌడ్, రామారం గిరి గౌడ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమానికి రాంపల్లి గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చక్రిపురంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**కాప్రా, నవంబర్ 6 ( నినాదం):** చర్లపల్లి డివిజన్ లోని చక్రిపురం కాలనీ లో గత కొంతకాలంగా డ్రైనేజీ సమస్యల నేపథ్యంలో స్థానిక నాయకులు వినోద్ నాయి, రామ్ రెడ్డి, రాఘవ రెడ్డి లు కార్పొరేటర్ దృష్టికి తీసుకు వచ్చారు. భూగర్భ డ్రైనేజీ పనులను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రారంభించారు. ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుద్ధ్య ఇబ్బందులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు వినోద్ నాయి, రామ్ రెడ్డి, శ్రీసాయి కిరణ్, రవీందర్ నాయక్, భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాగరాజు గుప్త, రామ్‌కుమార్, సాయి కుమార్, మున్నీ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ సదర్ సమ్మేళనంలో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్



**కాప్రా, నవంబర్ 6 నినాదం ):** కార్తీక పౌర్ణమి పండుగ సందర్భంగా మల్లాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళన కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని యాదవ సోధరసోదరీమణులకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ గ్రామ పెద్దలు, మల్లాపూర్ యాదవ సంఘం సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ నిధులు సమర్థవంతంగా వినియోగించాలి..

### ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### పీఎం శ్రీ నిధుల వినియోగంపై సమీక్ష



**ఖమ్మం ప్రతినిధి,నవంబర్ 6: (నినాదం):** పీఎం శ్రీ నిధులను సమర్థవంతంగా వినియోగించాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో పీఎం శ్రీ నిధుల వినియోగంపై సంబంధిత అధికారులతో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ఎంపికైన 28 పీఎం శ్రీ పాఠశాలలకు నిధులు మంజూరు అయ్యాయని, వీటిని సమర్థవంతంగా వినియోగించు కుంటూ, పిల్లలకు మెరుగైన విద్యాబోధన అందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పిఎంశ్రీ పాఠశాలలో క్రీడల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, యూత్ ఎకో క్లబ్ ఏర్పాటు చేయాలని అన్నారు. పిఎం శ్రీ పాఠశాలల్లో చదివే పిల్లలకు పరిశ్రమల విజిట్ తీసుకొని వెళ్లాలని, దీనికి సంబంధించి కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అవసరమైన వాహనాలు రవాణా శాఖ అధికారి సహకారంతో ఏర్పాటు చేయాలని అన్నారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం క్రింద పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశం లో విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సిహెచ్. రామకృష్ణ, మండల విద్యాధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భూసార పరీక్షా కేంద్రానికి గ్రహణం

### రెండేళ్లయిన వినియోగానికి నోచుకోని వైనం

### నిలిచిపోయిన మట్టి పరీక్షలు..

### నెరవేరని ప్రభుత్వ లక్ష్యం







**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 6 (నినాదం):** భూసార పరీక్షా కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేసిన వినియోగంలోకి తేకపోవడంతో గ్రహణం పట్టినట్లయింది. రెండేళ్లు గడిచిన ప్రజా ప్రతినిధులు.. అధికారులు భూసార పరీక్షా కేంద్రం వైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు వస్తున్నాయి. భూసార పరీక్షా కేంద్రాన్ని వినియోగంలోకి తేకపోవడంతో మట్టి నమూనా పరీక్షలు నిలిచిపోయాయి. వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం సమీపంలో నూతనంగా భూసార పరీక్షా కేంద్రాన్ని నిర్మించారు. రూ.81. 20 లక్షలతో 29-09-2023 న గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి రాష్ట్ర ఐటీ, మున్సిపల్, అర్బన్ డెవలప్మెంట్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లు భూసార పరీక్షా కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఎన్నికలు రావడం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వినియోగంలోకి తెచ్చేందుకు ఆలస్యం జరిగిందని అనుకున్నారు. కానీ ప్రారంభోత్సవం చేసి రెండేళ్లు అవుతున్న నేటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు కనీసం భూసార పరీక్షా కేంద్రం వైపు కన్నెత్తి చూడడం లేదని పలు విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో భూసార పరీక్షా కేంద్రాన్ని నిర్మించింది. రైతులు తమ పొలాల్లో ఎటువంటి పంటలు వేయాలో రైతులకు తెలిపేందుకు వ్యవసాయ అధికారులు రైతుల పొలాల్లోని మట్టిని తీసుకొచ్చి పరీక్షలు నిర్వహిస్తారు. ఆ భూమిలో ఏ పంట వేయాలి.. ఏ ఎరువులు వాడాలి.. ఎంత మోతాదు ఎరువులు వేయాలి.. పంటల మార్పిడి తదితర వివరాలు మట్టి పరీక్ష ద్వారా రైతులకు వివరిస్తారు. రైతులకు వ్యవసాయంలో మెలుకులు తెలిపేందుకు ఈ కేంద్రం వారికి ఎంతో ఉపయోగపడుతుంది. అత్యాధునిక వసతులతో నూతనంగా భవనం నిర్మించిన అందులో మట్టి పరీక్షలు నిర్వహించేందుకు పరికరాలు లేకపోవడంతో కేంద్రాన్ని వినియోగంలోకి తేవడం లేదని అధికారులు చెబుతున్నారు. మట్టి పరీక్షలు నిర్వహించేందుకు పి.హెచ్ మీటర్, ఈసీ మీటర్, కే ఈ ఎల్ ప్లస్, కలరీ మీటర్, ఫేమ్ ఫోటో మీటర్, సిప్లీషన్ యూనిట్, కెమికల్స్, గ్యాస్ పాత్రలు, షేకింగ్ మిషన్ తదితర వస్తువులు అవసరం ఉంటాయి. దీంతోపాటు భూసార పరీక్షా కేంద్రంలో ఒక విస్తరణ అధికారి, వ్యవసాయ అధికారి, అటెండర్, డైలీ వేజెస్ లేబర్ కావలసి ఉంటుందని అధికారులు అంటున్నారు. భూసార పరీక్షా కేంద్రానికి రెండు వైపులా వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయం, రైతు వేదిక కార్యాలయాలు ఉన్నాయి. తాళం వేసి ఉన్న భూసార పరీక్షా కేంద్రం వచ్చిపోయే వారికి దర్శనమిస్తుంది. ఈ కార్యాలయం గ్రామానికి దూరంగా ఉండటంతో వినియోగంలోకి తేకుంటే అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ఎంతో ఉపయోగపడే భూసార పరీక్షా కేంద్రాన్ని వినియోగంలోకి తేకుండా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నత స్థాయి అధికారులు ఎందుకు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. లక్షలు వెచ్చించి నిర్మించుకున్న భూసార పరీక్షా కేంద్రాన్ని వినియోగంలోకి తేకపోవడంలో అంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి భూసార పరీక్షా కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకోచ్చి రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు

## ఎంపీ కెవిఆర్‌ని విమర్శించే స్థాయి, కార్తీక్ రెడ్డికి లేదు

- మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



**చేవెళ్ల నవంబర్ 6 (నినాదం):** వార్డు మెంబర్గా గెలవలేని కార్తీక్ రెడ్డి, పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని విమర్శించే స్థాయి కాదని, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ఘాటుగా విమర్శించారు.గురువారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి, యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఏకవచనంతో బీఆర్ఎస్ నేత కార్తీక్ రెడ్డి సంబోధించడం పట్ల మండిపడ్డారు. జాతీయ రహదారి నిర్మాణం పై ఎంపీ కెవిఆర్ మాటలను వక్రీకరించడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.కనీసం వార్డు మెంబెర్ సైతం గెలవని కార్తీక్ రెడ్డి, ఎంపీ కేవీఆర్ ను విమర్శించే అర్హత లేదన్నారు. దశాబ్దాల కాలంగా చేవెళ్లను మీ కుటుంబం పరిపాలించిందని, కానీ అభివృద్ధి మాత్రం చేయలేదని అన్నారు. చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టుకు మొబిలైజేషన్ పేరుతో రూ. 800 కోట్లు దిగమింగారని ఆరోపించారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసిన మీరు చేసిన అభివృద్ధి శూన్యమని చెప్పారు. పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్ కు సిగ్గు లేదని, ఇప్పటివరకు చేసేందేమీ లేదన్నారు. పూడూరులో నేవీ రాడార్, హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణానికి రూ. వేలకోట్లు,ఎంపీ కొండా ఈ విశ్వేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారని వెల్లడించారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య ట్రిపుల్ వన్ జీవో ఎత్తివేయిస్తానని, చేవెళ్ల అభివృద్ధి చేయిస్తా అంటూ పార్టీలు మారారన్నారు. మరి జీవో ఎత్తి వేయించాడా, చేవెళ్ల అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు. అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఎంపీ కెవిఆర్ ను విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని విమర్శించిన పట్ల రాజకీయ జీవితం సమాధి కాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలా స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆంజనేయులు గౌడ్,, జై శంకర్, వెంకట్రామ్ రెడ్డి, గోపాల్ రెడ్డి వాసుదేవ్ కన్నా గాలయ్య అభిషేక్ రెడ్డి,అశోక్, కర్ణాకర్, సుధాకర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, మధుకర్ రెడ్డి గణేష్ తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగ హక్కుల సాధన, రక్షణకై ఛలో ఢిల్లీ

### జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్

**సిద్దిపేట, నవంబర్ 6 (నినాదం):** రాజ్యాంగ హక్కుల సాధన, రక్షణ కోసం జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో నవంబర్ 26న ఢిల్లీలో "ఛలో ఢిల్లీ" కార్యక్రమం నిర్వహించనున్నట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్ తెలిపారు. గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఆయన జిల్లా మాలమహానాడు బృందంతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బైరి రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎందాకైనా పోరాటం చేయాలని, రాజ్యాంగ హక్కులను సాధించడమే లక్ష్యంగా మాలమహానాడు ఢిల్లీలో భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమం చేపడుతోందని తెలిపారు. దేశంలో ఉన్న అన్ని వర్గాల దళితులు, వెనుకబడిన వర్గాలు సమాన హక్కులు పొందే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగ హక్కుల సాధనకు సంబంధించి మాలమహానాడు కొన్ని ప్రధాన డిమాండ్లను ప్రకటించింది. పార్లమెంట్‌కు భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టాలని, జాతీయ స్థాయిలో మాల, మహార్ మరియు అనుబంధ కులాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయస్థానాల్లో, రాజ్యసభలో రిజర్వేషన్లు అమలు చేయాలని, భారత రాజ్యాంగాన్ని అన్ని ప్రాంతీయ భాషల్లో విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని ఆయన సూచించారు. కరెన్సీ నోట్లపై అంబేద్కర్ గారి చిత్రాన్ని ముద్రించడంతో పాటు బ్యాగరి, కాటికాపరుల వృత్తులకు జాతీయస్థాయిలో తగిన గుర్తింపును కల్పించి, కేంద్ర ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ ఎలుక దేవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రాజయ్య, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆరె కిషోర్, మీడియా ఇన్‌చార్జి జాల శ్రీనివాసు, దుంద్ర సుమన్, సాయి పరమేష్, సాయి శ్రీరామ్, బొల్లం రాజేష్, బైండ్ల నరేష్, మద్దూరు కనకయ్య, శ్రీరాముల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 12న మెగా జాబ్ మేళా





- యువత సద్వినియోగం చేసుకోవాలి
- అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించాలి
- విజయవంతంకోసం విస్తృత ప్రచారం కల్పించండి
- హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి
- కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్6(నినాదం)** సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో ఈనెల 12న కొత్తగూడెం క్లబ్లో జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరు కానున్నారని ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక కొత్తగూడెం క్లబ్లో జాబ్ మేళా సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో కొత్తగూడెం కేంద్రంగా జరిగే ఈ జాబ్ మేళాకు 50కి పైగా కంపెనీలు హాజరవుతున్నాయని చెప్పారు. జిల్లా నలు మూలల నుండి 10వేల మందికి పైగా హాజరయ్యేలా జిల్లాలో ఉన్న అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని సూచించారు. మూడు వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న జాబ్మేళా నిరుద్యోగల పాలిట వరంగా మారుతుందని, ఆర్థికంగా స్థిరపడేందుకు అవకాశం ఉంటుందన్నారు. 10వ తరగతి పాస్ అయిన వారి నుండి మొదలుకుని, ఐటిఐ, డిప్లొమా, ఫార్మసీ, ఎంబిఏ, ఎంసిఏ, గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేట్, బిఇ, బిటెక్, ఎంటెక్, తదితర చదువులు చదివిన వారంతా ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందేందుకు హాజరుకావచ్చని చెప్పారు. కనీసం రూ.13 వేల నుండి మొదలుకుని రూ.10 లక్షల వరకు నెల ప్యాకేజీతో జీతాలు వచ్చే అవకాశం ఉందని, దిగ్గజ సాఫ్ట్వేర్, ఫార్మసీ కంపెనీలతో పాటు పలు కంపెనీలు వస్తున్నాయని చెప్పారు. జాబ్ మేళాకు హాజరయ్యేందుకు ముందుగా రిజిస్ట్రేన్ చేయించుకోవాల్సి ఉంటుందని, క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉందని ఎం ఎల్ ఏ చెప్పారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వీలుకాని వారు కూడా నేరుగా హాజరై స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకుని జాబ్మేళాలో పాల్గొనవచ్చని, ఒక్కొక్క అభ్యర్థి కనీసం 5 కం పెనీలు నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరు అయ్యే విధంగా టోకెన్ పాస్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని, ఉద్యోగానికి అభ్యర్థులు ఎంపికైన వెంటనే అక్కడికక్కడే ఆయా కంపెనీలు ఉద్యోగం కల్పిస్తున్నట్లు ఒప్పంద పత్రాలను కూడా ప్రముఖల చేతుల మీదుగా అందిస్తారని చెప్పారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ జాబ్మేళాలో జిల్లాలోని 40 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించాలని, అధికారులు ఇందుకు సంబంధించి ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. అనంతరం జాబ్ మేళా ప్రచార పోస్టర్ను విడుదల చేశారు. తహశిల్దార్ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మురళీధర్, సింగరేణి ఎసీ-2 జిఎం కోటిరెడ్డి, ఏజిఎం (సివిల్) రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) మోహన్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్య, జాబ్ మేళా కో-ఆర్డినేటర్ చందర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డిఓ మధు, కార్పొరేషన్ కమీషనర్ సుజాత, డిఎస్పి రెహమాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, గుర్తింపు సంఘం నాయకులు వట్టికొండ మల్లిఖార్జునరావు, నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, జి వీరస్వామి, తహశిల్దార్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


## శాంతియుత జగద్గిరిగుట్ట కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలి

### అఖిలపక్ష నాయకుల పిలుపు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్టలో బుధవారం జరిగిన హత్య ఘటన చాలా దారుణమని, సభ్య సమాజం భయభ్రాంతులకు గురైందని అఖిలపక్ష నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూడడానికి జగద్గిరిగుట్టలోని ప్రతి ఒక్కరూ పాటుపడాలని, అందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో సహకరించాలని కోరుతూ గురువారం అఖిలపక్ష నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘటనను ఖండిస్తూ జగద్గిరిగుట్ట సబ్ ఇన్స్పెక్టర్ అప్పారావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట అంటే మినీ తెలంగాణగా పేరుపొంది రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా వలస వచ్చే కార్మికులకు నిలయంగా ఏర్పడి అందరూ కలిసిమెలిసి జీవించే ప్రాంతమని పేర్కొన్నారు. నేడు గంజాయి కారణంగా గత మూడు సంవత్సరాలుగా జగద్గిరిగుట్టలో దాడులు, హత్యలు ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రాంతంలో ఇటువంటి హత్యలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల జగద్గిరిగుట్టకు చెడ్డ పేరు రావడమే కాకుండా ఇక్కడికి కొత్తవాళ్లు రావడానికి ఇబ్బంది పడుతారన్నారు. రాబోయే రోజుల్లో జగద్గిరిగుట్ట ప్రజలకు ఇబ్బంది ఏర్పడుతుందని, ఇటువంటి అమానవీయ సంఘటనలు మరోసారి జరగకుండా జగద్గిరిగుట్ట వాసులందరూ రాజకీయాలకతీతంగా కలిసివచ్చి అన్ని బస్తీలలో బస్తీ పెద్దలు, యువకులు కలిసి గంజాయి నిరోధక కమిటీలు ఏర్పాటు చేసి గంజాయిని బస్తీలలోకి రాకుండా చేయగలిగితే ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగవని సూచించారు. మంచి శాంతియుత వాతావరణం ఏర్పడి ప్రజలు సంతోషంగా కలిసిమెలిసి జీవించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరం మన బాధ్యతగా ఈ పోరాటంలో కలిసి రావాల్సిందిగా కోరారు. బస్తీలలో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో పోలీస్ గస్తీని మరింత తీవ్రతరం చేయాలని గంజాయి లభించిన వారిని, అమ్మిన వారిని ఈ ప్రాంతంలో ఉండకుండా బహిష్కరించాలని కోరారు. దానికి బస్తీవాసులందరూ మీ తోడుంటారని జగద్గిరిగుట్టను గంజాయి రహిత ప్రాంతంగా నిర్మించడంలో పోలీసులే బాధ్యత వహించి పౌర సమాజాన్ని కదిలించాలని కోరారు. జగద్గిరిగుట్టలో గంజాయిని లేకుండా చేయడానికి ఈ నెల 11 నాడు అన్ని బస్తీ కమిటీలతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, కాంగ్రెస్ నాయకులు సాయి పంతుల, టిఆర్ఎస్ నాయకులు సాజిద్, జనసేన నాయకులు సతీష్, మహాజన జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు డప్పు రామస్వామి, తొండ వెంకట్, సిపిఐ సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ నాయకులు సదానంద్, కే వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, మైనారిటీ నాయకులు ఇమామ్, జంబు,భాస్కర్,మల్లేష్, నరసింహ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖోఖో క్రీడాకారులకు దుస్తులు పంపిణీ



**కల్వకుర్తి, నవంబర్ 6 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్ లో గత 12 రోజులుగా నిర్విరామంగా కొనసాగిన ఖోఖో శిక్షణ శిబిరంలో శిక్షణ పొంది ఖోఖో స్టేట్ మీట్ కు వెళ్తున్న క్రీడాకారులకు గురువారం ఎలైట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం హైదరాబాదులోని వారి కార్యాలయంలో క్రీడ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎలైట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ మా సంస్థ ద్వారా మేము ఏర్పాటు చేసిన వెంచర్లలో మధ్యతరగతి ప్రజలకు సరసమైన ధరలకు ప్లాట్లను అందించాలనే ఉద్దేశంతోనే ఈ సంస్థను స్థాపించామన్నారు.అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. నిరుపేద విద్యార్థులకు, క్రీడాకారులకు,పేదలకు సేవ చేయడమే మా సంస్థ లక్ష్యం అని తెలిపారు. అనంతరం పెద్దపల్లి లో జరిగే ఖోఖో స్టేట్ లెవెల్ మీట్ కు వెళ్తున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపి, రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు.అలాగే ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విలియం, ఆర్గనైజర్ గోకమళ్ళ రాజు లు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వివిధ మండలాల నుంచి వచ్చిన ఖో ఖో క్రీడాకారులకు అడిగిన వెంటనే దుస్తులను పంపిణీ చేసిన ఎలైట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఎలైట్ ఇండియా సిఎండి రమేష్ యాదవ్, ఎండీలు రాజేందర్, నాగేష్, బాలరాజు, వెల్దండ మండల బిఆర్ఎస్ నాయకులు జంగిలి ఆనంద్, కల్వకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ డొక్కా , లింగమయ్య, యాదగిరి పాల్గొన్నారు.

నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 07
నవంబర్ 2025


## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**నిర్మల్ ప్రతినిధి,(సారంగాపూర్)నవంబర్6.(నీనాదం):** అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు.సారంగాపూర్ మండలంలోని సుప్రసిద్ధ అడెల్లి గ్రామంలో గల శ్రీ మహా పోచమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం నిత్యవిధి చండి హెూమం, మూలమంత్ర హెూమము ప్రతిష్టాంగ హెూమాలు, సామూహిక కుంకుమార్చన జరిపారు. మధ్యాహ్నం డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు, నిర్మల్ ఏఎంసీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాదం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,వివిధ మండల పార్టీ అధ్యక్షులు,వివిధ దేవాలయాల చైర్మన్ లు,ధర్మకర్తలు,మాజీ ఏఎంసీ చైర్మన్లు,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు,మాజీ మునిసిపల్ చైర్మన్ లు,మాజీ కౌన్సిలర్లు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు ,మాజీ జెడ్పీటీసీలు ,మాజీ ఎంపీపీలు ,వీడీసీ సభ్యులు,జిల్లా కాంగ్రెస్ లోని అన్ని విభాగాలు నాయకులు , కార్యకర్తలు ఉన్నారూ

## ఏసీబీ వలలో పౌరసరఫరాల శాఖ అధికారి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 06(నినాదం):** కొమురం భీమ్ జిల్లాలో అవినీతి అధికారి ఏసీబీ వలలో చిక్కాడు. వివరాల్లోకి వెళ్తే- పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నర్సింగరావు, పీడీఎస్ బియ్యాన్ని మిల్లుల నుంచి గోదాముకు తరలించే పనిలో రూ.75 వేల లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం.దీంతో బాధితుడు సుర సందీప్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. నర్సింగరావు మంచిర్యాల-ఆసిఫాబాద్ రోడ్డుపై లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అధికారులు అక్కడికి చేరుకోవడంతో పారిపోవడానికి యత్నించిన ఆయనను వెంటాడి అదుపులోకి తీసుకున్నారు.

## నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనుల పరిశీలన



**నూతనకల్ నవంబర్ 6 (నినాదం):** మండల పరిధిలోని కొత్తతండ గ్రామపంచాయతీ ఇందిరమ్మ ఇండ్ల పనులను గురువారం ఎంపీడీవో సునీత పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పనుల్లో నాణ్యత పై ఏమాత్రం రాజీ పడకుండా ప్రతి దశలో పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుక,మట్టిని లబ్ధిదారులకు అందజేయాలన్నారు.నిర్మాణపు పనులు త్వరగా పూర్తయ్యేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు.అధికారులు పూర్తయిన పనులు వెంటనే క్యాప్చర్ చేయాలని లబ్ధిదారులకు వెంటనే వారి ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు.తదనంతరం అంగన్వాడి,ఎంపీపీఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పరిశీలనతో పాటు గ్రామపంచాయతీ రికార్డు గ్రామంలో ఉన్న రోడ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవళిక,పాఠశాల ఉపాధ్యాయుడు సృజన్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు బానోత్ శీను,అంగన్వాడి టీచర్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

### -31వ రోజు 350 మంది అయ్యప్ప మాలదారులు బిక్ష స్వీకరణ



**కోదాడ(నినాదం):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 31వ రోజు బుధవారం 350 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. దాతలుగా ఖానాపురం గ్రామానికి చెందిన ఆశీర్వాదం గురుస్వామి, కోటమ్మ దంపతులు వారి కుమారుడు రాహుల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామీ, కుందురు జైపాల్ రెడ్డి,ప్రసాద్, భూపతి రావు, గింజుపల్లి సురేష్, గింజుపల్లి రఘు, జగన్, కనగాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



**చింతపల్లి, నవంబర్ 6 ( నినాదం)** ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఏఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం కేవలం ఏఐఎస్ఎఫ్ మాత్రమేనని అన్నారు,ప్రభుత్వం పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజురీయంబర్స్మెంట్ 8 వేల కోట్లు పైగా ఉన్నాయని దీనివలన పేద విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులచే సభ్యత్వ నమోదు చేయించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్,దేవరకొండ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ శంశోద్దీన్ చింతపల్లి మండల అధ్యక్షుడు శివ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియింబర్స్మెంట్ స్కాలర్షిప్‌లు విడుదల చేయాలి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 6(నినాదం)** పెండింగ్ లో ఉన్న రూ.8300 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్, పి డి ఎస్ యు, ఎస్ ఎఫ్ ఐ, బీఆర్ఎస్వి విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్, బస్ డిపో రోడ్డు మీదగా ర్యాలీగా వెళ్లి కొత్త బస్టాండ్ దగ్గర పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు జె.రమేష్, గణేష్, వీరయ్య, యశ్వంత్ లు మాట్లాడారు. గత ఐదు, ఆరు సంవత్సరాలుగా విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు కళాశాలలు బంద్ చేశారని చెప్పారు. తద్వారా పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయని, గత ప్రభుత్వం వేల కోట్లు పెండింగులో పెట్టిందని, ఇప్పుడున్నకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న నిధులు విడుదల చేయకుండా ఓట్ల మీద సీట్ల మీద ఉన్న ధ్యాస విద్యార్థుల భవిష్యత్తుపై లేదని, అధికారులు, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా ఈ ప్రభుత్వాలు చేస్తున్నాయని, వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, లేకపోతే విద్యార్థి సంఘాలుగా విద్యార్థులందరినీ ఏకం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, పి డి ఎస్ యు, ఎస్ఎఫ్ఐ,బిఆర్ఎస్వీ నాయకులు గోపాలకృష్ణ, వంశీ, దినేష్, సూర్యవంశం గిరి, అరవింద్, బన్నీ, వీరన్న విద్యార్థులు పాల్గొన్నారు

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి



**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 6(నినాదం) :** దేశవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫిక్స్18 వేల వేతనం నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.గురువారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) నల్గొండ జిల్లా 5వ మహాసభ సుజాత, సునీత ,జయమ్మ ల అధ్యక్ష వర్గంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాల చట్టం 1948 ప్రకారం కనీస వేతనం26 వేల ఇవ్వాల్సి ఉండగా 9,500/- పారితోషకాలు మాత్రమే ఇస్తూ ఆశాల శ్రమను ప్రభుత్వాలే దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఆశాలకు ఒకే జాబ్ చార్ట్ ఉండాలని, ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, ఎన్ హెచ్ ఎం స్కీము ను బలోపేతం చేయాలని అనేక ఉద్యమాలు ఆశాలు చేశారని మోడీ ప్రభుత్వం మాత్రం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చి కార్మిక వర్గాన్ని మరింత దోపిడీ చేయడానికి అవకాశం ఇచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ సెంటర్ డ్యూటీలు,పల్లె దావకాన లో ఊడ్చే పని,టాయిలెట్ లో నీళ్లు పెట్టడం,ఆన్లైన్ వంటి పనులతో వేధింపులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న,జిల్లా నాయకులు,పి సైదులు, అవుట రవీందర్,పోలే సత్యనారాయణ,అద్దంకి నరసింహ,ఆశా యూనియన్ నాయకులు రమావత్ కవిత,బి సౌజన్య, స్వర్ణ, వజ్రమ్మ ప్రేమలత,జ్యోతి, భాగ్యమ్మ మణెమ్మ,ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక శోభతో సాయి బాబా ఆలయం కళ కళ



**చింతపల్లి, నవంబర్ 6(నినాదం)**మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయానికి కార్తీక శోభ సంతరించుకోవడంతో ఆలయం భక్తులతో బుధవారం కళకళలాడింది.మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా ఆలయాన్ని కార్తీక పౌర్ణమి సందర్భంగా రంగురంగుల పూలతో విద్యుత్ దీపాలతో ఎంతో సుందరంగా అలంకరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతాలను ఆచరించారు. అనంతరం శివునికి, శ్రీ సాయిబాబా విగ్రహాలకు ఘనంగా అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం గురుస్తాన్ వద్ద గణపతి, శివుడు, సాయిబాబా, శ్రీకృష్ణ విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటి దీపోత్సవ వేడుకల సందర్భంగా గురుస్తాన్ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రాంగణ ప్రదేశంలో వివిధ రకాల పూలతో అలంకరించిన వేదికలపై దీపాల ఒత్తులను ఏర్పాటు చేశారు. ఆలయ గాయకుల బృందం ఆలపించిన భక్తి గేయాలకు భక్తులు ఎంతో పారవశ్యము చెందారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ దీపాలను వెలిగించాల్సిందిగా భక్తులను కోరారు. దీపాలను వెలిగించే సమయంలో తీసుకునే జాగ్రత్తల పట్ల భక్తులకు పలు సూచనలు అందజేశారు. అనంతరం భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో భక్తి పాటలు వింటూ దీపాలను వెలిగించారు. ఆలయ ఆస్థాన కళాకారుడు లక్ష్మణ్ ఆలపించిన శివుని పాట భక్తులను ఎంతో ఆకట్టుకుంది. ఈ అనంతరం భక్తులకు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ వేడుకల్లో ఆలే కమిటీ ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య , గోశాల పర్యవేక్షకులు కుంభం పుల్లారెడ్డి, ఆలయ పర్యవేక్షకుడు తడకమళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం చేసి విలేకరి ముసుగులో తిరుగుతున్న వ్యక్తి అరెస్ట్

**చింతపల్లి, నవంబర్ 6(నినాదం)**
పలు దొంగతనాలు చేసి విలేకరి ముసుగులో తిరుగుతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీఐ రాజు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ షేక్ మోదిన్ భాష అలియాస్ అలీ అనే వ్యక్తి 2019 జనవరి నెలలో చింతపల్లి తాసిల్దారు వారి కార్యాలయంలో రెండు కంప్యూటర్లు ఎల్ఈడి స్క్రీన్ దొంగతనం జరిగిందని అప్పటి ఎమ్మార్వో పి. సునంద ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయబడినట్లు తెలిపారు.కేసు దర్యాప్తులో భాగంగా సాంకేతిక పరిజ్ఞానం , ఫింగర్ ప్రింట్ డేటా ఆధారంగా నేరస్తుడు విలేఖరి ముసుగులో తిరుగుతున్న అలీగా గుర్తించి అతనిని పట్టుబడి చేసి విచారణ చేయగా మర్రిగూడ మండలం శివన్న గూడెం కు చెందిన గ్యార రమణ తో కలిసి ఇట్టి దొంగతనం చేసినట్టుగా ఒప్పుకున్నట్లు ఆయన తెలిపారు. విలేకరి ముసుగులో ఉన్న అలీ గతంలో యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో దోపిడి కేసులో , వాడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చీటింగ్, బ్యాటరీల దొంగతనం కేసులో నిందితుడిగా ఉన్నాడని ఆయన వెల్లడించారు.ఇట్టి దొంగతనం కేసులో నిందితుడి నుండి కంప్యూటర్ సిపియు, మానిటర్ , సెల్ ఫోను లను స్వాధీన పరచుకున్నట్లు ఆయన చెప్పారు. కేసును చాకచక్యంగా సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి నేరస్తులను గుర్తించిన నాంపల్లి సీఐ రాజు, చింతపల్లి ఎస్సై రామ్మూర్తి లను దేవరకొండ ఏఎస్పి అభినందించినట్లు తెలుస్తోంది.

## జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో రాష్ట్రజట్టు సభ్యుడుగా ఆరిజ్



**మిర్యాలగూడ నవంబర్ 6 (నినాదం):**
నల్గొండ పట్టణంలో ఈనెల 3 నుంచి 5 వరకుకోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జి. ఎఫ్) తెలంగాణ రాష్ట్ర స్థాయి టైక్వాండో అండర్ 17 రాష్ట్రస్థాయి బాలుర ఎంపిక పోటీలు ఏలిమినేటి మాధవ రెడ్డి పోలీస్ ఆడిటోరియంలో జరిగాయి.రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 350 మంది క్రీడాకారులు హాజరైనారు.ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తెలంగాణ రాష్ట్ర టైక్వాండో జట్టు ఎంపిక చేశారు. మిర్యాలగూడ చెందిన ప్రముఖ డాక్టర్ ముస్తాక్ అహ్మద్ తనయుడు మొహమ్మద్ ఆరిజ్ అహ్మద్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపీక కావడంతో పాటు గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఆరిజ్ ను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈనెల నవంబర్ 25 నుంచి డిసెంబర్ 2 వరకు అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ఇటానగర్ లో జరగనున్న జాతీయ స్థాయి ఎస్.జి.ఎఫ్. టైక్వాండో ఛాంపియన్‌షిప్ లో తెలంగాణ రాష్ట్ర జట్టుసభ్యుడుగా ఆరిజ్ ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి మొహమ్మద్ అక్బర్ అలీ, నల్గొండ టూ టౌన్ సిఐ సైదులు,కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ ఎం.వి.గోన రెడ్డి, ఎస్ జి ఎఫ్ రాష్ట్ర పరిశీలకుడు ఎం.ఈశ్వర్, నల్గొండ ఆర్గనైజింగ్ సెక్రటరీ దగ్గుపాటి విమల,ది టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ నల్గొండ డిస్ట్రిక్ట్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ యూనుస్ కమాల్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు నర్సి రెడ్డి, శంభులింగం, నాగరాజు, రవీందర్, యుగేందర్, ఎండి అష్రఫ్ అహ్మద్, డిస్ట్రిక్ట్ కోశాధికారి అంబటి ప్రణీత్, టోర్నమెంట్ కోఆర్డినేటర్ మొహమ్మద్ నసీరుద్దీన్,కోచ్‌లు, మేనేజర్లు, టెక్నికల్ అధికారులు, పిడిలు, పీఈటీలు పాల్గొన్నారు.

# తప్పుగా నమోదైన భూములను వెంటనే రద్దు చేయాలి

**మల్హార్ నవంబర్ 06 (నినాదం):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం ఎడ్లపల్లి గ్రామంలో తన పేరు పైన ధరణి పోర్టల్ లో నమోదు చేయబడిన భూమి తనది కాదు ప్రస్తుతం ఉన్న పోర్టల్ నుండి డిలీట్ చేయాలని మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన తొటరాజేశ్వరరావు గురువారం మండల తహసీల్దార్ కె రవి కుమార్ కు దరఖాస్తుఅందజేశారు. ఎడ్లపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 303/ఏ లో ఉన్న 0-39గుంటల భూమి తొట రాజేశ్వరరావు కుమారుడు తొట యశ్వంత్ పేరున ధరణిలో తప్పుగనమోదు అయింది. ఆ భూమి తమది కాదని అట్టి భూమిని డిలీట్ చేయాలని తోటరాజేశ్వరరావు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ధరఖాస్తు అందజేసినట్లుతహసీల్దార్ కె రవి కుమార్ తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ రాజేశ్వరరావుసమర్పించిన ధరఖాస్తు పై విచారణ చేసి సర్వే నెంబర్ ను వారి ఖాతా నుండితొలగిస్తామని తెలిపారు. మండలంలో ఇతరుల భూమి తప్పుగా తమ తమ పేర్లపై నమోదైఉంటే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. తొటరాజేశ్వరరావు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ధరఖాస్తు అందజేయడం అబినందనీయమనిహర్షం వ్యక్తం చేసి సన్మానించారు.

## నవంబర్ 10న అప్రెంటిస్ షిప్ మేళా

### -ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ కె.రమేష్ బాబు వెల్లడి

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 6 (నినాదం)** వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజపేట సమీపంలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నవంబర్ 10 న ఉదయం10.00 గంటల నుండి అప్రెంటిషిప్ మేళా ఉంటుందని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ కే.రమేష్ బాబు తెలిపారు. ఐటిఐ పాస్ అయినా అభ్యర్థులకు వివిధ పరిశ్రమలతో డీఈ,టీ హైదరాబాద్ వారి ఉత్తర్వులను అనుసరించి ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటిస్ షిప్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని వనపర్తి జిల్లాతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న అర్హులైన అభ్యర్థులు ఉపయోగించుకోవాలని కోరారు. అప్రెంటీషిప్ మేళాకు వచ్చే అభ్యర్థులు తమవెంట సంబంధిత విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు తీసుకోని హాజరు కావాలని కోరారు.ఈ అప్రెంటీషిప్ మేళా కు 9 కంపెనీలు ( హైదరాబాద్ వనపర్తి, పోలేపల్లి తదితర) వస్తున్నాయని ప్రిన్సిపాల్ కే.రమేష్ బాబు తెలిపారు. ఈ మేళాకు సంభందించిన వివరాల కొరకు ట్రైనింగ్ ఆఫీసర్ ఎంఈ హక్ ను లేదా ఈ క్రింది సెల్ నెంబర్లను 9849244030, 9490202037 సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు

## తన్నీరు సత్యనారాయణ రావుకు నిరంజన్ రెడ్డి నివాళులు



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 6 (నినాదం) :** మాజీ మంత్రి టి.హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు దశదిన కర్మ గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తన్నీరు హరీష్ రావు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు నాగం తిరుపతిరెడ్డి, లక్ష్మారెడ్డి ఉన్నారు

## మహాదేవపూర్‌లో మాజీ ఎమ్మెల్యే పర్యటన

**మహదేవపూర్ నవంబర్ 6,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గురువారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పర్యటించారు. మండల కేంద్రంలో ఇటీవల మరణించిన జియ్యరి మదనమ్మ, గొట్టిముక్కల లక్ష్మి, కావేరి లచ్చయ్య చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ నాయకుడు కూరతోట శ్రీహరిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో ముస్కు శంకర్ ముందస్తు వివాహ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మంథని పార్టీ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, పలిమెలబిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, మహాదేవపూర్ మాజీ సర్పంచ్శ్రీపతి బాపు, అలీమ్ ఖాన్ తోపాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం చేసిన దాతలు తల్లిదండ్రులు

### - ప్రిన్సిపల్ శ్రీమతి విజయదేవి దాతలతో కలిసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభం



**మల్హార్ నవంబర్ 06 (నినాదం):** జయశంకర్ భూపాల పల్లి జిల్లా మల్హార్ మం డల కేంద్రంలోని స్థాని క ప్రభుత్వ జూనియర్ కళాశాల తాడిచెర్లలో విద్యార్థుల తల్లిదం డ్రులు మరియు దాతల సహకారంతో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి విజయదేవి,దాతలతో కలిసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించారు. ఈ చక్కటి కార్యక్రమాన్ని పురస్కరించుకొని, కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ,గత సంవత్సరం ఇదేవిధంగా దాతల సహకారంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయడం ద్వారా విద్యార్థుల హాజరు శాతం మెరుగుపడి పబ్లిక్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించి తెలంగాణ రాష్ట్రంలో కళాశాల మొదటి స్థానంలో నిలిచిం దన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరానికి గాను పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో ఈ విషయాన్ని చర్చించడం ద్వారా, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు దాతలు ముందుకు రావడం వలన ఇది సాధ్యమైందన్నారు. ఇంకా ఈ సంవత్సరంలో ఇంటర్మీడియట్ బోర్డు వాళ్ళు సైన్స్ ఆర్ట్స్ విద్యార్థుల కొరకు కళాశాలలో ఏర్పాటుచేసిన స్పెషల్ తరగతులు ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ మరియు క్లాట్ తరగతులు మరియు విద్యార్థుల ముఖ హాజరు సంబంధించి ఇలా ఈ మధ్యాహ్న భోజనం అందించడం వల్ల అధిక శాతం విద్యార్థులు కళాశాలకు హాజరవుతారని, అదేవిధంగా ఈ సంవత్సరం కూడా 100%ఉత్తీర్ణత సాధించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు.